రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

# ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ వాహనాలు ప్రారంభం



ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ వాహనాలను ప్రారంభిస్తున్న సీపీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ 10 వాహనాలను విప్రో సర్కిల్ వద్ద సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర ఐపీఎస్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని అత్యంత ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించడానికి ఈ టాస్క్‌ఫోర్స్ వెహికిల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆగస్టు నెలలో ప్రారంభించి 6ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ బైక్స్ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంలో ప్రభావంతంగా పనిచేస్తున్నాయన్నారు. వీటికి అదనంగా మరో 10వాహనాలను నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్ వెహికల్స్ కమాండ్ కంట్రోల్ పర్యవేక్షణలో పనిచేస్తాయన్నారు. సైబరాబాద్ ట్రాఫజక్ డీసీపీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.... ఐటీ కారిడార్, ఇండస్ట్రియల్ ఏరియాల్లో వెహికల్ బ్రేక్ డౌన్ అయిన లేదా రోడ్డుపై పార్కింగ్ చేసిన ట్రాఫిక్ రద్దీ ఏర్పడటమే కాకుండా ట్రాఫిక్ జాం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈటాస్క్‌ఫోర్స్ వాహనాలు ఎల్లప్పుడు రద్దీ ప్రాంతాల్లో తిరుగుతూ ట్రాఫిక్ సజావుగా సాగేలా చేస్తాయన్నారు. ఎస్‌సీఎస్‌సీ సెక్రటరీ కృష్ణ ఏదుల మాట్లాడుతూ.... వర్క్ ఫ్రం హోం తర్వాత ఇటీవల అన్ని ఐటీ కంపెనీలు ఉద్యోగులను ఆఫీసులకు రావాలని ఆదేశించడంతో ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ ఫ్లో పెరిగిందన్నారు. దీంతో పాటు క్యాబ్ సర్వీసెస్, డెలివరీ బాయ్స్ మూమెంట్ కూడా పెరిగిందన్నారు. కావున ట్రాఫిక్ సాఫీగా వెళ్లే ఉద్దేశ్యంతో ఈ ట్రాఫిక్ టాస్క్‌ఫోర్స్ వెహికల్స్‌ను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డీసీపీ క్రైమ్స్ కల్మేశ్వర్ సింగేన్వర్, డీసీపీ ట్రాఫిక్ టి.శ్రీనివాస్‌రావు, డిసిపి మాదాపూర్ శిల్పవల్లి, డీసీపీ బాలానగర్ సందీప్, డీసీపీ శంషాబాద్ జగదీశ్వర్‌రెడ్డి, ట్రాపిక్ ఏడీసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సీఏఆర్ ఏడీసీపీ హెడ్ క్వార్టర్స్ రియాజ్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ హన్మంత్‌రావు, ఎస్‌సీఎస్‌సీ ఫోరం సభ్యులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## పథకం ప్రకారం వేట కోడవలితో దాడి

**మొయినాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** పథకం వేసి వేట కోడవలితో ఒ వ్యక్తి పై కత్తితో ఇద్దరు అన్నదమ్ములు కలిసి దాడిచేయడంతో బాధితుడికి తీవ్రగాయాలపలయ్యారు, ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో శివాలయం ముందు చోటుచుసుకుంది. వివరాల్లోకి వెళ్లితే ఎస్ఐ లింగనాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అప్పరెడ్డి గూడ గ్రామానికి చెందిన ఎర్ర కిష్టయ్య మరియు తన సోదరుల మద్య అదే గ్రామంలోని సర్వే నెంబరు 391 లో గల 20 గుంటల భూమి విషయంలో గత నాలుగు నెలల నుండి గోడవలు జరుగుతున్నాయి, భూమి వివాదాం రోజురోజుకు మితిమిరుతుండగా కిష్టయ్య అన్న కోడుకులైన ఎర్ర రాజు మరియు ఎర్ర సురేష్ ఇద్దరు కలిసి కిష్టయ్యను ముందుగానే పథకం ప్రకారం హత్య చేయడానికి పునుకున్నారు. బుదవారం దాదాపు 1 గంటల 30 నిమిషాలకు వచ్చి మొయినాబాద్ లోని శివాలయం ఎదుట కూరగాయాలు అమ్ముతున్న కిష్టయ్య పై కత్తితో దాడి చేశారు.సంఘటన స్థలానికి చేరుకున్న మొయినాబాద్ పోలీసులు రక్తం మడుగులో ఉన్న కిష్టయ్యను ఆసుపత్రికి తరలించారు. మొయినాబాద్ పోలీసులు ఈ మేరకు కేసు నమోదుచేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పోడు భూముల సత్వర పరిష్కారానికి పనులు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిఖిల

### -జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** పోడు భూముల సత్వర పరిష్కార నిమిత్తం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్‌లో పోడు వ్యవసాయ భూముల పురోగతిపై రెవెన్యూ శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోడు భూముల సమస్యల పరిష్కారానికి ఈ నెలాఖరులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా వచ్చిన అర్జీలన్నింటిని పరిగణలోకి తీసుకొని క్షేత్రస్థాయిలో వెళ్లి ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహించి హ్యాబిటేషన్ల వారీగా డివి జనల్ స్థాయి కమిటీకి నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. సర్వే పూర్తి అయిన వాటి వివరాలు మొబైల్ యాప్‌లో పొందు పరచాలని అన్నారు. ధ్రువీకరణ, సర్వే ప్రక్రియ చేపట్టే ముందు గ్రామాల్లో చాటింపు వేయించాలని ఆమె తెలిపారు. ప్రతిరోజు ఎఫ్ఆర్సి కమిటీలు తప్పనిసరిగా ధ్రువీకరణకు వెళ్లాలని, ధ్రువీకరణ ప్రక్రియ సమగ్రంగా రోజువారీగా డివిజన్ స్థాయి కమిటీకి పంపాలని అధికారులను ఆదేశించారు. పోడు భూముల అర్జీల పరిష్కార నివేదికలు పూర్తి అయ్యేవరకు అధికారులు, సిబ్బంది ఎవరు సెలవులో వెళ్ళొద్దని, సెలవుల్లో వెళ్ళిన వారిని విధులకు రప్పించుకొని పోడు భూముల ప్రక్రియ ు వేగవంతం చేయాలని తాసిల్దారుల ు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, డీటీఓ కోటాజి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

### -పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్

### -జిల్లా కలెక్టర్ నిఖిల

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఈ నెల 16న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు అభ్యర్థులు ఉదయం 10 గంటలకు పరిక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆ తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించబోమని జిల్లా కలెక్టర్ నిఖిల తెలిపారు. బుధవారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ డాక్టర్ పి.జనార్ధన్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లు,లైజర్ ఆఫీసర్లు,అసిస్టెంట్ లైజన్ ఆఫీసర్ పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....గ్రూపు-1 పరీక్షలు అక్టోబర్ 16న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.అభ్యర్థులు రెండు గంటల ముందే పరీక్షా కేంద్రాలను చేరుకోవాలని గ్రూపు-1 పరీక్షలకు తొలిసారిగా బయోమెట్రిక్ ఉంటుందన్నారు.ఉదయం 10 గంటల తర్వాత పరిక్షా కేంద్రంలో అనుమతించబడదని,10: 15 గంటలకు పరిక్షా కేంద్ర గేటు మూసివేదయం జరుగుతుందన్నారు.10 సంవత్సరాల తరువాత గ్రూప్-1 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇటీ పరీక్షలకు అభ్యర్థులు పెద్ద ఎత్తున హాజరవుతున్నందున పరీక్షలను సజావుగా,ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.జిల్లా పోలీస్ హెచ్ క్వార్టర్స్ లో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు చేయడం జరిగిందని స్ట్రాంగ్ రూమ్‌తో పాటు ప్రతి పరిక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.స్ట్రాంగ్ రూ.పరీక్షా కేంద్రంలోని గేట్ ఎంట్రన్స్ చీఫ్ సూపరింటెండెంట్ రూమ్‌లలో సిసి కెమెరాలను వీడియో కవరేజ్ ఏర్పాటు చేయాలన్నారు.స్ట్రాంగ్ రూమ్ నుండి పరిక్షా కేంద్రానికి పరీక్ష మెటీరియల్‌ను పోలీస్ బందోబస్తుతో సకాలంలో చేర్చాలన్నారు.పరిక్షా పూర్తి అయ్యేవరకు పాటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.చీఫ్ సూపరింటెండెంట్‌లతో కలిసి సంబంధిత లైజన్ ఆఫీసర్లు ,అసిస్టెంట్ లైజర్ ఆఫీసర్లు పరిక్షా కేంద్రాల పరిసరాలలో గల జిరాక్స్ సెంటర్‌లను మూసివేసి 144 సెక్షన్ విధించాలన్నారు.ఆర్‌టిసి బస్సులను సకాలంలో నడపాలని అన్నారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్‌లైన్ నెం 7995061132 ఉదయం 9 నుండి సాయంత్రం 6 వరకు సంప్రదించగలరని తెలిపారు.ఎలాంటి పొరపాట్లు జరుగకుండా గ్రూప్ 1 పరీక్షలను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను కోరారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రషీద్,డిఆర్ఓ అశోక్ కుమార్,ఆర్‌డిఓ విజయకుమారి,డిఎస్పి సత్యనారాయణ,చీఫ్ సూపరింటెండెంట్‌లు,లైజర్ ఆఫీసర్లు,అసిస్టెంట్ లైజర్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నిఖీల,అధికారులు

### రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈనెల 16వ తేదీన జరగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీఆఎస్‌పీఎస్‌సీ చైర్మెన్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, అదనపు కలెక్టర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లతో సమీక్ష నిర్వహించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సాఫీగా నిర్వహించేలా పక్కగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి పాటించాల్సిన నిబంధనలు, కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనల గురించి వివరించారు. ప్రతి అభ్యర్థికి సంబంధించి బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రలను తప్పనిసరిగా సేకరించారన్నారు. ప్రతి 60 మంది అభ్యర్థులకు ఒక బయోమెట్రిక్ యూనిట్‌ను అందుబాటులో ఉంచేలా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు.బయోమెట్రిక్ విధానం అమలులో ఉన్నందున పరీక్ష ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి కనీసం రెండు గంటల ముందే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఉదయం 10:15గంటల తర్వాత పరీక్ష కేంద్రం గేట్లను మూసివేస్తారని, పరీక్ష కేంద్రంలోని అనుమతించరని తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్షకు 51,718 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా 128 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, టీఎస్‌పీఎస్‌సీ వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఏవైన సమస్యలుంటే 04023235642, 04023235643 నెంబర్‌లతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. 25 తహసీల్దార్లను లైజనింగ్ ఆఫీసర్లుగా, 128 మంది అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లుగా నియమించి 12మండలాలు అబ్దులాపూర్‌మెంట్, బాలాపూర్, చేవెళ్ల, మొయినాబాద్, రాజేంద్రనగర్, హయత్‌నగర్, శేరలింగంపల్లి, శంషాబాద్, ఇబ్రహీంపట్నం, గండిపేట్, సరూర్‌నగర్, మహేశ్వరం మండలాల్లో 25రూట్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రశ్నాపత్రాలు, ఇతర పరీక్షా సామాగ్రిని తగిన బందోబస్తు మధ్య పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో స్ట్రాంగ్‌రూంలో భద్రపరుస్తామని తెలిపారు. తప్పనిసరిగా సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్న పత్రాల బండిల్ సీల్ తీసేలా సీ.ఎస్‌లకు స్పష్టమైన సూచనలు చేశామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి



కానిస్టేబుల్ మహేశ్‌ను అభినందిస్తున్న సీపీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీపీ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్‌లోని షామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అంబటి మహేశ్ బీచ్ వాలీబాల్‌లో గోల్డ్‌మెడల్ సాధించినందుకు బుధవారం సైబరాబాద్ సీపీ అభినందించారు. తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన అంబటి మహేష్ గుజరాత్‌లోని సూరత్‌లో నిర్వహించిన బీచ్ వాలీబాల్‌లో 36వ జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మోడల్స్ సాధించినందుకు కానిస్టేబుల్ మహేష్ సీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువాలని సీపీ అభినందించారు. ఈకార్యక్రమంలో జాయింట్ సీపీ అవినాష్ మహంతి, సీఎఆర్ హెడ్ అడిషనల్ డీసీపీ రియాజ్ ఉన్నారు.

## బాల్య వివాహాలను నిరోధించాలి : జడ్జీ శ్రీదేవి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రంగారెడ్డిజిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** బాలికలు స్వీయనియంత్రణ పాటించాలని రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో ఆమె ముఖ్య అతిధిగా హజరై మాట్లాడారు. ఈసందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినులకు పలు అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, స్వీయనియంత్రణ, పోక్సో చట్టం తదితర విషయాలపై బాలికలకు వివరించారు. బాలికలు 10 నుంచి 15 సంవత్సరాల వయస్సులో అనవసర ఆకర్షణలకు లోను కాకూడదని స్వీయనింత్రణతో ఉండాలని ఆమెసూచించారు. 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోకూడదని అనారోగ్యమైన సమస్యలు వస్తాయని ఎవరూ కూడా బాల్యవివాహాలను ప్రోత్సహించకూడదన్నారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుకోవడానికి క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్గిఉండాలని అందుకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అనిత, టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నేటికి బిసిల జీవనవిధానంలో ఎలాంటి మార్పు లేదు

### -బిసిలకు బిసి బంధును అమలు చేయాలి

### -రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య

**బొంరాస్‌పేట్,అక్టోబర్12,ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు,జాతీయ బిసి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య దుద్యాల్ మండలం లగచర్ల గ్రామానికి చెందిన రాష్ట్ర బిసి విద్యార్థి నాయకులు గుండెమోని శివకుమార్ తల్లి మాణెమ్మ ఇటివల మరణించిన విషయంను తెలుసుకున్న అయన వారి ఇంటికి వెళ్ళి మాణెమ్మ చిత్రపటంకు పూలమాలవేసి నివాళ్ళులు అర్పించారు.కుటుంబసభ్యలకు సానుభూతి తెలిపి ధైర్యం చెప్పారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల్లో నివాసిస్తున్న బిసి కులాల ప్రజల బ్రతుకులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ప్రభుత్వం బిసిలకు బిసిబంధు కెటాయించి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలను అందించి ఆర్థికంగా ఎదిగెందుకుకృషిచేయాలని అన్నారు.బిసిలకు విద్యా,ఉద్యోగ,రాజకీయాల్లో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించకుండా తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు.బిసిలను అణచివేసే ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగ కొనసాగించవని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట్ర నాయకులు లాల్‌కృష్ణ,జిల్లా అధ్యక్షులు యాదగిరి యాదవ్,రవీంద్రచారి, మాన్నె బస్వరాజ్ యాదవ్,భామరాజు,ప్రభాకర్,పులిందర్‌గౌడ్,సూర్యనాయక్ తదితరులు పాల్గోన్నారు.



మాణెమ్మ చిత్రపటంకు నివాళ్ళులర్పిస్తున్న ఆర్ కృష్ణయ్య.

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

### -వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో స్థలాల పరిశీలన

**నందిగామ అక్టోబర్12,ప్రభాతవార్త :** దేశాన్ని ఐక్యం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్ని విజయవంతం చేయాలని షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు.భారత్ జోడో పాదయాత్ర ఈనెల 23న తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుందని,29న షాద్‌నగర్,నందిగామ మీదుగా హైదదరాబాద్ వైపు సాగుతుందన్నారు.భారత్ జోడో యాత్రలో భాగంగా నందిగామ మీదుగా పర్యటిస్తున్న నేపథ్యంలో ఈకార్యక్రమానికి సంబంధించిన అనుకూలమైన స్థలాలను రాష్ట్ర కాంగ్రెస్ అగ్రశ్రేణీ నేతలతో కలిసి పరిశీలించారు.నందిగామలోని పోతులూరి వీరబ్రహ్మంద్ర స్వామి ఆలయ పరిసరాలు,నూజీవిడు కంపెనీ ముందున్న స్థల పరిశీలన చెసినట్లు నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ తెలిపారు.ఈ స్థల పరిశీలనలో తెలంగాణ ఇంచార్జీ,ప్రధాన కార్యదర్శి మాణిక్యం ఠాగూర్,ఎఐసిసి జనరల్ సెక్రెట్రరీ బోసు రాజు,సినియర్ నేతలు హన్మంత్ రావు,పోన్నం ప్రభాకర్,బలరాం నాయక్,మహేష్ గౌడ్,వంశీ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరయ్య గౌడ్,కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# ఆరోగ్య సేవలో బస్తీ దవాఖానాలు బేష్

### -కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, అక్టోబర్ 12. ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందాలనె ఉద్దేశ్యంతోబస్తీ దవాఖానాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవఖానాను,అదే విదంగా వీది లైట్లను బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఆస్పత్రులను బలోపేతం చేయడంతో పాటు అవసరముగు చోట నూతన ఆస్పత్రులను గత ఎనిమిదిన్నరేడ్లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నగరాలు, పట్టణాల్లోని పేదల అనుకూలంగా ఉండాలని బస్తీ దవాఖానాలను రూపకల్పన చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటపెట్టగా ఎంతో ఉగయోగకరంగా మారాయన్నారు. బస్తీ దవఖానాలతో పేదలకు ఉన్న చోటనే ఆరోగ్య సేవలు అందుతున్నాయని తెలిపారు. గుండ్లపోచంపల్లిలో ఏర్పాటు చేసిన ఈ దవఖానాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లిలో బస్తీ దవాఖానాను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

# గంజాయి విక్రయిస్తున్న యువకుడి రిమాండ్

**వికారాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** పుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకునే యువకుడు అడ్డదారిలో డబ్బులు సంపాదించేందుకు అలవాటు పడ్డాడు. ప్లాస్టిక్ కవర్లలో గంజాయి విక్రయానికి యత్నిస్తుండటంతో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన బుధవారం వికారాబాద్ పట్టణంలో చోటు చేసుకుంది. టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ వెంకటేశం, వికారాబాద్ సీఐ టంగుటూరి శ్రీ ు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ పట్టణం గరీబ్‌నగర్ కాలనీకి చెందిన ఇప్పలపల్లి వినోద్‌కుమార్ అలియాస్ లడ్డు పుట్‌పాత్ వ్యాపారం చేసుకునేవాడు. అడ్డదారిలో డబ్బులు బాగా సంపాదించాలనే ఆశ పుట్టడంతో బీదర్ ప్రాంతం ుంచి గుట్టుగా గంజాయి తీసుకవచ్చి విక్రయాలకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం గరీబ్‌నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రహరీగోడ వద్ద ఒక ప్లాస్టిక్ కవర్లో గంజాయి ఉంచి విక్రయిస్తుండగా జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సీఐ వెంకటేశం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి లడ్డు ు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం వికారాబాద్ తహసీల్దార్ సమక్షంలో పంచనామ నిర్వహించి అతని వద్ద నుంచి 200 గ్రాముల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు లడ్డుపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించిట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ టి.శ్రీను మాట్లాడుతూ, నిషేదిత గంజాయిపై తెలంగాణ పోలీసు శాఖ ఉక్కు పాదం మోపుతుందని, ఇందులో భాగంగా వికారాబాద్‌లో ఎవరైనా గంజాయి విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు సైతం పిల్లల ప్రవర్తనను ఓ కంట కనిపెట్టాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్సు సీఐ వెంకటేశం, వికారాబాద్ సీఐ టి.శ్రీను

# కన్న తండ్రిని చంపిన కసాయి కొడుకు

**షాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మద్యం తాగొద్దన్నందుకు కన్న తండ్రిని కొడుకు కట్టెతో కొట్టి అతి కిరాతకంగా చంపాడు. ఈసం ఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దామర్ల పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసు కుంది. షాబాద పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.... దామర్లపల్లి గ్రా మానికి చెందిన బోకుల రామయయ్య (70) తన కొడుకు వెంకటయ్య మద్యానికి బానిసై రోజు తప్పతాగి ఇంటికి వచ్చేవాడు. దీంతో తండ్రి ఎప్పుడు మద్యం తాగొద్దని మందలించేవాడు. ఎప్పటిలాగే మంగళవారం రాత్రి బాగా మద్యం సేవించి ఆలస్యంగా ఇంటికి రావడంతో తండ్రి రామయ్య కొడుకు వెంకటయ్యను మందలించాడు. మద్యం మత్తులో ఉన్న వెంకటయ్య తండ్రిని కర్ర తీసుకుని విచక్షణారహితంగా కొట్టాడు. దీంతో తలకు, ఎడమ కాలుకు కింది భాగాన తీవ్రరక్తగాయాలైన రామయ్య మృతి చెందాడు. 8సంవత్సరాల క్రితం తల్లి మృతి చెందడం, మద్యానికి బానిసై వెంకటయ్యను భార్య వదిలి వెళ్లడంతో తండ్రి కొడుకులు ఇద్దరే ఇంట్లో నివసిస్తున్నారు. మద్యం తాగి వస్తుండడంతో వెం కటయ్యను తరచూ తండ్రి మందలించడంతో తండ్రిని హత్య చేస్తే నన్ను అడిగేవారు ఉండరని భావించిన కుమారుడు తండ్రిని కట్టెలతో కొట్టి హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. గ్రా మస్థుల సమాచారం మేరకు సీఐ గురువయ్య గౌడ్, ఎస్సై మహేశ్వర్ రెడ్డిలు సంఘటన స్థలా నికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.



కొడుకు చేతిలో హత్యకు గురైన తండ్రి రామయ్య మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ



కరపత్రం విడుదల చేస్తున్న దృశ్యం

### గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై

## 14న దుద్దెడలో మహాసభలు

**కొమురవెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** గీత కార్మికుల సమస్యలపై చర్చించడానికి జిల్లాలోని దుద్దెడ వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 14న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా రెండో మహాసభలను నిర్వహించడం జరుగుతుందని సంఘం ప్రతినిధులు బండకింది అరుణ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రంలోని నర్సింగరావుగౌడ్ అతిథిగృహంలో కొమురవెల్లి గౌడ సంఘం సభ్యులు మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ముద్రించిన వాల్‌పోస్టర్లను అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాల్లో గీత కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గీత కార్మికులు వృతిలో భాగంగా ప్రమాదాలకు గురై వికలాంగులుగా మారిన పోరపాటున మృతి చెందిన బాధిత కుటుంబాలను అదుకోవడంలో ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి గీత కార్మికులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ముత్యం పర్శరాములు, బండి రమేష్, దొమ్మాట అంజయ్య, ముత్యం పర్శరాములు, కరుణాకర్, బత్తిని నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు దళితబంధు అందించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**తొగుట, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** రా ష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని వెంటనే అమలు చేసి పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తొగుటలోని తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బొంబాయి వెంకట్, లింగాల కృష్ణ, స్వామి, నరసింహులు, కర్ణాకర్, లింగం, బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలను తనిఖీ చేసిన డిఇవో



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న డిఈఓ

**నంగునూర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండలంలోని ము ండ్రాయి ప్రాథమికోన్నత పాఠశాల, రాజగోపాల్‌పేట ప్రాథమిక,ఉన్నత పాఠశాలలు, పాలమాకుల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్‌రెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన పాఠశాలలో హాజరు రిజిస్టర్‌లను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న బోధన విషయాలపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన తోపాటు పౌష్టికాహారమైన మధ్యాహ్న భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం వండుతున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. అయన వెంట సెక్టోరియల్ అధికారి రామస్వామి, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు, బీరకాయల తిరుపతి, పొన్నాలమల్ల రాములు, నీరజ, వినోద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తాటి చెట్లను నరికినవారిపై చర్యలు తీసుకోవాలి



ఎస్‌ఐ దామోదర్‌కు ఫిర్యాదు చేస్తున్న గౌడ సంఘం నాయకులు

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** పట్టణ శివారులో గల తాటి చెట్ల గొలలను నరికిన వారిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పూదరి వరప్రసాద్‌గౌడ్ బుధవారం ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్‌కు సంఘం నాయకులతో కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిచెట్ల గొలలను నరికిన వారిని గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాటి చెట్ల గొలలను నరకడం వల్ల ముగ్గురు గీత కార్మికులు రోడ్డున పడ్డారని నిందితులను గుర్తించి వారిని శిక్షించడంతో పాటు నష్టపోయిన గీత కార్మికులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు తాళ్లపలి శ్రీనివాస్‌గౌడ్, పచ్చిమట్ల రాజయ్య గౌడ్, మల్లేశంగౌడ్, సత్యనారాయణగౌడ్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

### విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలి

**-సంఘం జెసి డివిజన్ గౌరవ అధ్యక్షుడు మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** విఆర్ఎలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని విఆర్ఎల జెసి హుస్నాబాద్ డివిజన్ గౌరవ అధ్యక్షుడు అయిలేని మల్లిఖార్జునరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హుస్నాబాద్‌లో విఆర్ఎల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 80రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోగా శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే ప్రభుత్వం లాఠీ చార్జీతోపాటు అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా విఆర్ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా జెసి నాయకులు భవాని, సమ్మయ్య, తిరుమల, ప్రసాద్,రాజు, మహేందర్‌రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లిఖార్జునరెడ్డి

# సమన్వయంతో సమస్యలు పరిష్కారం

**◆ మర్కుక్‌లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తీర్మానం.. ◆ మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి పాండుగౌడ్**

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** గ్రామాల్లో సభ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో పరిష్కరించాలని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలు కోరారు. మండలకేంద్రం మర్కుక్‌లోగల ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనంలో బుధవారం మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు పాండుగౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన నివేదికలను సభలో చదివి వినిపించారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలను ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకురాగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. మంజూరైన నూతన పెన్షన్లలో అర్హులైన వారికి రాకపోవడం పట్ల ఎంపిటిసి కృష్ణయాదవ్ ప్రశ్నించగా ఎంపిడిఓ ప్రవీణ్ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరయ్యే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం మండలకేంద్రం మర్కుక్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు సభ్యులు ఆమోదించి తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పాండుగౌడ్ మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో




మాట్లాడుతున్న ఎంపిపి పాండుగౌడ్

సభ దృష్టికి వచ్చిన సమస్యలను మూడు నెలల్లో జరిగే సమావేశం వరకు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేయాలని సూచించారు. జరుగుతున్న సమావేశంలో గ్రామాల్లో ఉన్న ఎన్నో సమస్యలు దృష్టికి వచ్చినప్పటికీ పరిష్కారం కాకపోవడం పట్ల ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. రెవెన్యూకు సంబంధించిన పలు భూ సమస్యలు పరిష్కారం అయినప్పటికీ మరిన్ని చిన్నపాటి సమస్యలు నెలకొన్నాయని పలువురికి భూ సమస్య ఉండడంతో రైతుబంధు రావడంలేదని,ఎలాంటి భూ సమస్యలు లేకుండా చూడాలని తహసీల్దార్ భవానికి సూచించారు.సమావేశంలో తహసీల్దార్ భవాని, ఎంపిడిఓ ప్రవీణ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్, ఎంపిటిసిలు నరేందర్, ధనలక్ష్మి కృష్ణ, లక్ష్మినర్సమ్మ, చైతన్యశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, గాయత్రిబాల్‌నర్సయ్య, మాధవిరాజిరెడ్డి, లక్ష్మిరాములుగౌడ్, అశోక్, నర్సింహులు, ఎంఈఓ ఉదయభాస్కర్‌రెడ్డి, ఏఓ నాగేందర్‌రెడ్డి, మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ మెరుగు శ్రీనివాస్, ఎంపిఓ రాజలింగం, విద్యుత్ ఏఈ సుధీర్, మిషన్ భగీరథ ఏఈ తిరుమల్‌రెడ్డి, ఆర్ఐ బాలకృష్ణమూర్తి, ఈజిఎస్ టిసి రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




జిపి సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

### విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**రాయపోల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, దుబ్బాక నియోజకవర్గ టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మామిడి మోహన్‌రెడ్డి మామ గారు న్యాలమడుగు బాల్‌రెడ్డి జ్ఞాపకార్థం జిల్లాలో ఉత్తమ విద్యాధికారిగా ఎంపికైన ఎంఈఓ నరసమ్మను అదే విధంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను, అలాగే పదవ తరగతిలో 10 జిపి సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, సత్తయ్య,కిష్టారెడ్డి, ఉపాధ్యాయులు, బాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు, ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, తుప్పతి ప్రవీణ్, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు

### బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్‌రెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** బిజెపి కిసాన్ మోర్చ సిద్ది పేట జిల్లా ఉపాధ్యక్షుడిగా హుస్నాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు కవ్వ వేణుగోపాల్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కూరెల్లి జశ్వంత్‌రెడ్డి బుధవారం రోజున ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు కిసాన్‌మోర్చలో అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షునితో పాటు జిల్లా కార్యదర్శి పన్యాల విష్ణువర్ధన్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**దుబ్బాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** మండలంలోని పద్మనాభునిపల్లి గ్రామంలో కండ్లకొయ్య రవి కుమారుడు కండ్లకొయ్య వినోద్ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘునందన్ రావు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించాడు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట ఉప సర్పంచ్ హమర్, బిజెపి నాయకులు పార్లమెంట్ జాయింట్ కన్వినర్ చింత సంతోష్ కుమార్, సుంకు ప్రవీణ్ కుమార్, దేవరాజు, తదితరులు ఉన్నారు.

### ఆపదలో ఉన్నవారికి అండ సిఎం సహాయనిధి

**-మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి**

**దుబ్బాక (అక్బర్‌పేట్‌భూంపల్లి), అక్టోబర్ 12, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని, ఆరోగ్యశ్రీ పథకంతో పాటు సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకుంటున్నారని మెదక్ ఎంపి, సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. అక్బర్‌పేట్‌భూంపలి మండలంలోని భూంపల్లికి చెందిన పూజశ్రీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలుకు మేరుగైన వైద్యం కోసం సీఎం సహాయ నిధి ద్వారా రూ. 2.5 లక్షలు మంజూరి చేయించి పూజ తండ్రి కుమార్ గౌడ్‌కి చెక్కుని బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఒక సంజీవనిగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు.

### బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**దుబ్బాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో చెల్లాపూర్ 2వ వార్డులో ఏ కుటుంబంలో ఎలాంటి ఆపద వచ్చిన మొదటగా ఆదుకునేది, వార్డులో ప్రజల కన్నీరు తుడుస్తూ, ప్రజలను కంటికి రెప్పాల కాపాడుకుంటుంది వార్డు కౌన్సిలర్ గోనెపల్లి దేవలక్ష్మిసంజీవ రెడ్డి అని వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు దుబ్బాక రవి పేర్కొన్నారు. ఇదే వార్డులో గత వారం రోజుల క్రింత దివ్యాంగుడైన దుబ్బాక శ్రీను మరణించడంతో బుధవారం దశదిన కర్మ సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వామి, ప్రకాష్, నిఖిల్, మహేష్, గుండెల్లి కిష్టయ్య, తదితరులు ఉన్నారు.



ఆవిర్భావ వేడుకల్లో మాట్లాడుతున్న బిఎంఎస్ నాయకులు

### ఘనంగా బిఎంఎస్ ఆవిర్భావ వేడుకలు

**గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్‌లో బుధవారం బిఎంఎస్ ఆవిర్భవించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు టి.శ్రీనివాస్‌చారి జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి సల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం యాజమాన్యంతో పోరాడి నిరంతరం అనేక విజయాలు సాధించామన్నారు. గత ఎన్నికల్లో వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన సిఐటియు యూనియన్ చేసిన వాగ్దానాలు మరిచి యాజమాన్యానికి తొత్తుగా మారి కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ యూనియన్ నాయకులు పులుగం శ్రీనివాస్, ఎస్.కె. నజీర్, ఏ.నాగభూషణం, కె.పరశురాం, బి.రాములు, వి.యాదగిరి, డి.కిష్టయ్య, కె.కనకయ్య, ఎం.దేవయ్య, యు.మల్లయ్య, బి.శివకుమార్, విజయ్‌కుమార్, ఇమామొద్దీన్, భాస్కర్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

### విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతస్థానాలకు చేరుకోవాలి : మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులు పట్టుదలతో చదవి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు అన్నారు. సిద్దిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటీ వరకు విద్యారంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితం యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజనం పేరిట పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అనంతరం చైర్మన్ పాఠశాల చుట్టూ పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు పయ్యావుల ఎల్లం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**టిపిసిసి డెలిగేట్ సభ్యుడు జశ్వంత్‌రెడ్డి**

**కొండపాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా టిపిసిసి డెలిగేట్ సభ్యులు మాదాడి జశ్వంతరెడ్డి అధ్వర్యంలో కాళ్లకల్ నుంచి చేపట్టిన పాదయాత్ర అరు రోజుల పాటు సాగిన యాత్ర బుధవారం కొండపాక మండల కేంద్రంలో ముగిసింది. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాదాడి జశ్వంత్‌రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామంలో పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు నినాదాలు చేస్తూ పాదయాత్రగా బయలు దేరారు. ఈ సందర్భంగా జశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ కొండపాక మండలంలో జోడో కాంగ్రెస్ పాదయాత్రకు ప్రజల మద్దతు పెరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగరావు, ఉప సర్పంచ్ కొమురయ్య, పార్టీ నాయకులు విజయ్‌కుమార్, బాలకృష్ణరెడ్డి, పంజాల రవిగౌడ్, నాగరాజు, రవీందర్,అజ్జార్, కృష్ణరెడ్డి, దేవేందర్, మామిడాల శ్రీను, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.



కొండపాకలో చేపట్టిన పాదయాత్ర దృశ్యం

# స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :**

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో దేశ్‌పాండే ఫౌండేషన్ కాకతీయ సాండ్ బాక్స్ సహకారంతో మహిళలకు 30 రోజుల కుట్టుమిషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిర మహిళలు స్వయం ఉపాధి చేసుకుంటూ కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రమేష్, భాస్కర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**మురుగు కాలువ పనులకు భూమిపూజ...**

హుస్నాబాద్ పట్టణంలోని 14వ వార్డులో బుధవారం టియుఎఫ్ఐడిసి ద్వార మంజూరైన రూ. 20 లక్షల నిధులతో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సైడ్ డ్రయిన్‌తో పాటు మురుగు కాలువల నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ నాణ్యతతో పనులుచేసి త్వరగా వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ భూక్య సరోజన,బొజ్జ హరీష్,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్,కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న



నాచారం హల్దీవాగులో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

### మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వర్గల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. వర్గల్ మండలంలోని గంగపుత్రులకు ప్రభుత్వం 6 లక్షల చేపపిల్లలను అందించగా బుధవారం 2 లక్షల చేపపిల్లలను నాచారం హల్దీవాగులో వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ కులానికి సహాయ సహకారాలు అందించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుల వృత్తికి ప్రాధాన్యత ఇస్తూ సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేషంగౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పూదరి యాదగిరిగౌడ్, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆంజనేయులు, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శీలం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కటకం ఎల్లవ్వ, కర్కపట్ల గ్రామానికి చెందిన చింతకాయల ఆంజనేయులు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్యముదిరాజ్ మృతుల కుటుంబాలను బుధవారం పరామర్శించి మృతుడు ఆంజనేయులు కుటుంబానికి రూ.5వేలు, ఎల్లవ్వ కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు సర్పంచ్ నర్సింలు, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, టిఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలేనియాదవ్, నాయకులు నాగులు, జిల్లా యువజన విభాగం నాయకులు కర్ణాకర్, పాములపర్తి టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్‌ముదిరాజ్, చెక్కల నర్సింలు, ప్రభాకర్, కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కటకం ఎల్లమ్మ అనారోగ్యం కారణంగా మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ మృతురాలి కుటుంబాన్ని బుధవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయనతోపాటు వార్డు సభ్యులు ప్రభాకర్, పిఎసిఎస్ డైరెక్టర్ తలకొక్కుల రాములు, నాయకులు ఏడెల్లి మల్లేశం, జుట్టు సుధాకర్, ఏడెల్లి దాసు, మేకల శ్రీనివాస్, మేర వెంకటేష్, వల్లకాటి వెంకటేషం, ఏడెల్లి బాల్‌నర్సు, తలకొక్కుల మల్లేశం, దొడ్డ చారి, శేఖర్, బాలస్వామి, నవీన్, మధు ఉన్నారు.

### విద్యార్థులకు దుస్తులు, నోటుబుక్స్, వర్క్‌షీట్స్ పంపిణీ

**మర్కుక్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని సర్పంచ్‌లు గడ్డం ప్రసాద్, అశోక్ అన్నారు. మండల పరిధిలోని యూసుఫ్‌ఖాన్‌పల్లి, చేబర్తి, గణేష్‌పల్లి, నర్సన్నపేట గ్రామాల్లోని నాలుగు ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు కృషి ఫార్మా ప్రతినిధి అమరసింహ సహకారంతో బుధవారం స్థానిక సర్పంచ్‌లతో కలిసి స్కూల్ యూనిఫాం, నోటుబుక్స్, వర్క్‌షీట్స్, స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృషి ఫార్మా ప్రతినిధి అమరసింహ మాట్లాడుతూ మా కంపెనీ ద్వారా పేద విద్యార్థుల చదువు కోసం ఇలాంటి సహాయం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. నాలుగు పాఠశాలలకు సహకరించిన అమరసింహను శాలువాతో సత్కరించి ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని సర్పంచ్‌లు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ, సర్పంచ్‌లు మాధవిరాజిరెడ్డి, మంజులశ్రీరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, నర్సింలు, ఉపాధ్యాయులు రేణుక, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : సిఐ ఎర్రల కిరణ్

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త :** హుస్నాబాద్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఎర్రల కిరణ్ హెచ్చరించారు. బుధవారం సీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంరక్షణ కల్పించడంతో పాటు శాంతి భద్రతలకు కాపాడడమే ధ్యేయమన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలన్నారు. అంతే కాకుండా సర్కిల్‌పరిధిలో జూదం ఆడటం, గుట్కా, మట్కా, అక్రమ ఇసుక రవాణా, అక్రమ రేషన్ బియ్యం రవాణాతో పాటు అనుమతులు లేకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసే కార్యక్రమాలు ఎవరు నిర్వహించినా నేరుగా దగ్గరలోని పోలీస్‌స్టేషన్,లేదా సీఐ కార్యాలయంలో సంప్రదించాలని సంప్రదించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

### మృతుడి కుటుంబానికి విఆర్ఏల ఆర్థిక సహాయం

**వర్గల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం వేలూరు గ్రామానికి చెందిన మొలుగు బాలయ్య అనారోగ్యంతో మృతిచెందగా మండల విఆర్ఏలు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఏలు మాట్లాడుతూ 80 రోజులుగా తాము నిరవధిక సమ్మె చేపట్టడం జరిగిందని తమతో పాటు బాలయ్య సమ్మెలో పాల్గొన్నాడని తెలిపారు. అతని కుటుంబ పోషణ భారం కావడంతో అప్పులు చేయగా తీవ్ర మనస్థాపానికి గురై అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పేర్కొన్నారు. బాలయ్యకు ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారని, వారి కుటుంబ పరిస్థితి దీనంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బాలయ్య మృతిచెందడంతో తోటి విఆర్ఏలు అంతా కలిసి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విఆర్ఏల సమస్యలను తీర్చాలని వారు కోరారు.

### ఆరోగ్య తెలంగాణనే సిఎం కెసిఆర్ లక్ష్యం

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ గుప్తా**

**రాయపోల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఆరోగ్య తెలంగాణనే సిఎం కెసిఆర్ లక్ష్యమని దౌల్తాబాద్ మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పడకంటి శ్రీనివాస్ గుప్తా అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని అరెపల్లి గ్రామానికి చెందిన కొమరి వీరయ్య ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, పిడిశెట్టి నర్సింలు ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి లక్ష రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేసారు. బుధవారం ఎంపీ ఆదేశాల మేరకు వారికి లక్ష రూపాయల ఎల్‌ఓసిని మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ అందజేసారు. కార్యక్రమంలో నాయకులు పిడిశెట్టి నర్సింలు,భాస్కర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసిని అందజేస్తున్న పడకంటి శ్రీనివాస్ గుప్తా

### బర్రె దొంగతనంపై కేసు నమోదు

**అక్కన్నపేట, అక్టోబరు 12, ప్రభాతవార్త :** మండలంలోని గొల్లకుంట గ్రామానికి చెందిన రైతు కాశబోయిన సమ్మయ్యకు చెందిన బర్రె విలువ రూ 40వేల విలువ చేసే బర్రెను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి దొంగించారని బుధవారం రోజున అక్కన్నపేట ఎస్ఐ తాండ్ర వివేక్‌కు సమయ్య బంధువు మల్లేశం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు స్వీకరించిన ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిటి రోడ్డు నిర్మించాలని పాదయాత్ర



ఎంపిడివో రాఘవులుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి అక్టోబర్12,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి బిటి రోడ్డు నిర్మించాలని కోరుతూ బుధవారం గ్రామస్తులు సర్పంచ్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తలకొండపల్లి మండల ఆ గ్రామానికి సుమారు 15 కిలోమీటర్ల దూరం ఉందని వీరన్నపల్లి నుంచి గట్టుఇప్పలపల్లికి నాలుగు కిలోమీటర్ల దూరం బిటి రోడ్డు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని మండలంలోని అన్ని గ్రామాలకు బిటి రోడ్డు ఉన్నప్పటికి వీరన్న పల్లి గ్రామం నుంచి గట్టుఇప్పలపల్లి గ్రామానికి బిటి రోడ్డు లేకపోవడంతో అనేక గుంతల మయం నెలకొందని వారు అన్నారు.ప్రతినిత్యం గట్టుఇప్పలపల్లి గ్రామానికి వస్తున్నామని బిటి రోడ్డు లేకపోవడంతో గుంతల మయం రోడ్డుతో ద్విచక్ర వాహనాలు సైతం రాలేని పరిస్థితి నెలకొందన్నారు.వెంటనే అధికారులు స్పందించి మా గ్రామానికి బిటి రోడ్డు పూర్తి చేయాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం మండల ఎంపిడివో రాఘవులకు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి,గోవర్దన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజయ్య గుప్తా,మోహన్ రెడ్డి,అజీమ్,సిపిఎం నాయకులు దుబ్బ చెన్నయ్య,కుర్మయ్య,తదితరులు ఉన్నారు.

## ఆర్ కృష్ణయ్యకు విఆర్ఎలు వినతిపత్రం అందజేత



వినతిపత్రంను అందిస్తున్న విఆర్ఎలు

**బొంరాస్‌పేట్,అక్టోబర్12,ప్రభాతవార్త ః**
రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బుధవారం నాడు దుద్యాల్ మండలం లగచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం కార్యనిర్వాహక అధ్యక్షులు శివకుమార్ తల్లి మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. మండలానికి చెందిన విఆర్ఎలు తమ సమస్యలపై ఆర్ కృష్ణయ్యకు వినతిపత్రం అందించారు.విఆర్ఎలు గత 80రోజులుగా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందు కృషి చేయాలని అయనను కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విఆర్ఎ సంఘం కోచైర్మన్ గోపాల్, మోహన్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే పట్నం



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

**బొంరాస్‌పేట్,అక్టోబర్12,ప్రభాతవార్త ః**
వేరువేరు ఘటనలలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పట్నంనరేందర్‌రెడ్డి పరామర్శించారు.బొంరాస్‌పేట్ మండల పరిధిలోని వడిచర్ల గ్రామం ఏనిమీదితాండ సర్పంచ్ బడ్డిబాయి భర్త భీమ్లానాయక్ మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన అనంతరం అక్కడి నుండి ఎక్కచెరువుతాండ సర్పంచ్ కమ్లీబాయి తల్లి,తాలుక అధికార ప్రతినిధి టీటీ రాములునాయక్ సోదరి సోమ్లీబాయి మృతిచెందిన విషయం తెలుకున్న ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.అనంతరం దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల గ్రామానికి బిఆర్ఎస్ కార్యకర్త వెంకట్‌రాములు రోడ్డుప్రమాదంలో గాయపడినందున అయన ఇంటికి వెళ్ళి పరామర్శించారు.పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చిన తనకు ఒక్క ఫోన్ చేయండి,ప్రతికార్యకర్తకు అండగా నేనుంటాను అని అయన హమీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, జడ్పీటీసి, ఎంపిపి,యువనాయకులు నరేష్‌గౌడ్,మహేష్,వడిచర్ల ఉపసర్పంచ్ కృష్ణ,దేశ్యానాయక్ ఉన్నారు.

## ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

### -ధర్మాపూర్ గ్రామస్థుల వినతి

**కొడంగల్ రూరల్, అక్టోబరు, 12 (ప్రభాతవార్త)ః**
కొడంగల్ మండల పరిధిలోని ధర్మాపూర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తు అక్రమ డిప్యూటేషన్‌పై ఇతర మండలానికి వెళ్లిన ఉపాధ్యాయురాలు అనిత డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. బుధవారం కొడంగల్ ఎంఈవో రాంరెడ్డికి వినతి పత్రం అందించి వారు విలేకరులతో మాట్లాడారు. ధర్మాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (యంపీపీఎస్)లో జనవరి 7, 2022 నుంచి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు రాష్ట్ర విద్యాశాఖ అధికారుల అసంబద్ధత ఆదేశాలతో సెప్టెంబరు 14, 2022 నుంచి ఇతర మండలానికి డిప్యూటేషన్‌పై వెళ్లిందని తెలిపారు. దీంతో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయురాలి డిప్యూటేషన్‌ను రద్దు చేసి విధుల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని, లేదా పాఠశాలకు నూతన రెగ్యులర్ ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఏకంబ్రా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు యం.నరేశ్, రాములు, కె.జములప్ప, యం.శ్యామ్, బి.ఆశప్ప, బి.నర్సిములు, జీ.నర్సిములు, అంజిలప్ప, కాశప్ప, జె.సాయప్ప, సాబప్ప, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



ఎంఈవో రాంరెడ్డికి వినతి పత్రం అందిస్తున్న ధర్మాపూర్ గ్రామస్థులు

## కుల మత రాజకీయాలు కాదు..క్షేమదాయకమైన రాజకీయాలు కావాలి

### -వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**
కులమత రాజకీయాలు కాదు అని, క్షేమదాయాకమైన ప్రజా సంక్షేమమైన రాజకీయాలు కావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో వికారాబాద్ పట్టణంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో మండలంలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది మైనారిటీ నాయకులు మహమ్మద్ రఫీ, వారి అ ుచరులు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆనంద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రస్తుతం కుల మతాలను రెచ్చగొట్టే విధంగా బీజేపీ కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. భారతదేశం అంటేనే లౌకిక దేశం అంటూ ప్రచారం చేస్తూనే కుల మతాలను రెచ్చగొట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇలాంటి కుల పిచ్చి, మత పిచ్చి ఉన్న రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకే సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ ను బీఆర్ఎస్‌గా మార్చి దేశ రాజకీయాల్లో మార్పు తెచ్చేందుకు సంకల్పించాలరిన పేర్కొన్నారు. ప్రజలు అన్ని పార్టీలను, అన్ని ప్రభుత్వ విధానాలను గమనిస్తుంటారని, ఎన్నికల సమయంలో సరైన తీర్పు ఇచ్చి గుణపాఠం చెబుతారని అన్నారు.



పార్టీలో చేరిన వారిని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ఇప్పటికైన విద్వేశాలు రెచ్చగొట్టే రాజకీయాలు కాకుండా అందరు సుఖ సంతోషాలతో ఉండే రాజకీయాలు చేయాలని హితవు పలికారు. పార్టీలో చేరిన న్యాయవాది మహ్మద్ రఫి మాట్లాడుతూ, కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితుడనై బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాములు యాదవ్, నాయకులు రాంరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కమాల్‌రెడ్డి, రాజునాయక్, ప్రభాకర్‌రెడ్డి, బషీర్, సత్తార్, వెంకటయ్య పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పు శుభపరిణామం

### -ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రామన్నగారి శ్రీనివాస్



కాసాని జ్ఞానేశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**వికారాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**
ముదిరాజులు బీసీ -డీ నుంచి బీసీ-ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సుప్రీంకోర్టులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌కు సానుకూల తీర్పు రావడం జరిగిందని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు రామన్నగారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో కాసాని జ్ఞానేశ్వర్ చిత్రపటానికి ముదిరాజ్ సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ... ముదిరాజులకు విద్య, ఉపాధి రంగాలలో రిజర్వేషన్ కల్పించుటకు అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డిని ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఒప్పించి అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులు బీసీ-డీ గ్రూప్ నుంచి బీసీ-ఏ కు మార్పించి, జీ.వో నెంబర్ 15ను ఫిబ్రవరి19, 2009లో ప్రభుత్వం ఇవ్వడానికి కృషిచేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ జీఓ నెంబర్.15 కు వ్యతిరేకంగా బీసీ-ఏ లో ఉన్న ఉపకులాలు హైకోర్టును ఆశ్రయించడం వల్ల జీవో నెంబర్ 15 చెల్లదని హైకోర్టు ప్రకటించడం జరిగిందన్నారు. హైకోర్టు తీర్పువల్ల మెజారిటీ ప్రజలకు జరిగే అన్యాయాన్ని దృష్టిలో ఉంచుకొని సుప్రీంకోర్టులో 2010లో అత్య ధిక జనాభా ఉన్న ముదిరాజులకు న్యాయం చేయాలని స్పెషల్ లీవ్ పిటిషన్ కాసాని జ్ఞానేశ్వర్ దాఖలు చేరని తెలిపారు. ముదిరాజుల ఆర్థిక స్థితిగతులపై ఒక సర్వేరిపోర్ట్‌ను సమర్పించమని తెలంగాణ బీసీ కమిషన్‌ను సుప్రీంకోర్టు కోరినప్పటికీ, బీసీ కమిషన్ ముదిరాజుల స్థితిగతులపై సుప్రీంకోర్టులో రిపోర్టును ఇప్పటివరకు సమర్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాసాని జ్ఞానేశ్వర్ వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ పై తుది తీర్పు మంగళవారం సుప్రీంకోర్టు వెలువరిస్తూ..బీసీ కమిషన్‌కు, బీసీ ఉపకులాల కేటగిరి మార్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని, ముదిరాజులకు న్యాయం చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ముదిరాజ్ సంఘం పరిగి అధ్యక్షుడు అనంతయ్య, నవపేట్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాణయ్య, ముదిరాజ్ సంఘం వికారాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు బిఆర్.శేఖర్, నాయకులు కోడి లక్ష్మణ్, రంగరాజ్, దుద్యాల వెంకటయ్య, జి.లక్ష్మణ్, శేఖర్, మంగ నాగయ్య ఖల్‌కోడ నర్సిములు, వెంకటయ్య సిద్ధులురు కృష్ణ, బంటు వెంకటయ్య, బాబు, దోమ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో యథేచ్ఛగా ఇసుక ఫిల్టర్‌లు

### -ధ్వంసం చేసిన రెవెన్యూ పోలీసు అధికారులు

**తలకొండపల్లి అక్టోబర్12,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటుక ,ఇసుక ఫిల్టర్ గత కొన్ని సంవత్సరాలుగా యథేచ్ఛగా నిర్వహిస్తునానరు.ఇసుక ఫిల్టర్‌గా యజమానులు తమ ఇష్టం ప్రకారంగా కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రతినిత్యం రాత్రి సమయాలలో లారీలలో ఇసుకను తరలిస్తున్నారు. కృత్రిమ ఇసుక తయారీతో లక్షల రూపాయలు గడిస్తూ ఉండడంతో తమను ఎవరూ ఏమి చేయలేరు అనే విధంగా వారు తయారవుతున్నారు.దీంతో ఇంత కాలం తమకేమి పట్టనట్టు వ్యవహరించిన పోలీసులు మరియు రెవెన్యూ అధికారులు బుధవారం మండల పరిధిలోని పడకల్ ,కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి రెవెన్యూ శివారు పరిధిలో ఇసుక ఫిల్టర్‌లను తయారు చేసే యంత్రాలు మరియు కృత్రిమ ఇసుకను ధ్వంసం చేశారు.తలకొండపల్లి డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్,



ఆర్ఐ మంజుల ఎస్ఐ నరసింహ,శెట్టి ఆధ్వర్యంలో పోలీసులతో కలిసి ఇసుక ఫిల్టర్లను తయారు చేస్తున్న యంత్రాలను మరి కృత్రిమ ఇసుకకు తెచ్చిన మట్టిన ధ్వంసం చేశారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...తలకొండపల్లి మండలంలో ఎవరైనా కృత్రిమ ఇసుకను తయారు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు వారి తెలియజేశారు.

## ఆర్.కృష్ణయ్యను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

**కొడంగల్ రూరల్, అక్టోబరు, 12 (ప్రభాతవార్త);**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను ముదిరాజ్ యువజన సంఘం కొడంగల్ తాలూకా అధ్యక్షుడు బాల్‌రాజ్, మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, బాబయ్యనాయుడు, బోయిని హన్మంతు, శివరాజ్ తదితరులు కలిశారు. బుధవారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని లగచర్ల గ్రామానికి వచ్చిన ఆర్.కృష్ణయ్యను కలిసిముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చేందుకు బీసీ కమీషన్‌కు నివేదిక అందించాలని వినతి పత్రం అందించారు. అన్నీ రంగాల్లో వెనకబాటుకు గురవుతున్న ముదిరాజ్‌లను దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో జీవో నెం.15 ద్వారా బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో కేసు కొనసాగుతుండగా, సుప్రీం కోర్టు బీసీ కమీషన్ ముందు ముదిరాజ్‌ల వాదనాలు వినిపించాలని ఫైడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బీసీ కమీషన్ అధికారులు సర్వే చేసి తమకు అనుకూలంగా నివేదిక ఇస్తే బీసీ ఏ గ్రూపులోకి మా



ఆర్.కృష్ణయ్యకు వినతి పత్రం అందిస్తున్న ముదిరాజ్ సంఘం కొడంగల్ తాలూకా నాయకులు

ర్చేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ విషయంపై బీసీ కమీషన్‌కు నివేదిక అందించాలని ఆర్.కృష్ణయ్యతో ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు.

## అందెశ్రీకి జ్ఞాపిక అందజేత



అందెశ్రీకి జ్ఞాపిక అందజేస్తున్న జిల్లా గ్రంథాలయ చైర్మెన్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి జయ జయహే తెలంగాణ గీతాన్ని స్వరాష్ట్రోద్యమ గాయత్రి మంత్రంగా ప్రవచించి నాలుగు కోట్ల నాలుకపై ప్రతిష్టాపన చేసిన ప్రముఖ ప్రజాకవి, లోకకవి డా.అందెశ్రీ తను రాసిన పుస్తకం నిప్పుల వాగు పుస్తకాన్ని గ్రంథాలయ పాఠకులకు పరిచయం చేయడానికి వచ్చారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కప్పాటి పాండురంగారెడ్డి అందెశ్రీకి స్వాగతం పలికారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్ఫూర్తి సందేశం ఇవ్వమని అందెశ్రీని చైర్మెన్ పాండురంగారెడ్డి కోరగా ప్రజాకవి అందెశ్రీ పాఠకులకు స్ఫూర్తి, సందేశాన్నిచ్చారు. అందులో భాగంగా జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవడానికి వినోదాన్ని దూరం పెట్టి కష్టపడితే ఖచ్చితంగా లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే మూడింటిని పాటించాలని కష్టపడాలి... కష్టపడాలి... కష్టపడాలి అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను, యువతకు స్వామి వివేకానందు స్ఫూర్తిప్రదాతగా గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలో ప్రచురించిన కరపత్రంతో మొదలైన మలిదశ తెలంగాణ ఉద్యమంలో మూడున్నర కోట్ల ప్రజలను ఏకం చేసి ఆరుకోట్ల ప్రజలను ఆలోచింపజేసి భారతదేశం 120కోట్ల ప్రజల చూపులు తనవైపు తిప్పుకుని తెలంగాణ సాధన ఒక్క పక్క పలుచటి వ్యక్తి కేసీఆర్ వల్ల అయిందంటే అర్థం చేసుకోవాలని, అనుకుంటే కానిది ఏది లేదన్నారు. నాకు ఈ దేశంలో ముగ్గురు కార్యసాధకులు స్ఫూర్తి అని వారు నందమూరి తారక రామారావు, కాన్షిరామ్, కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని అన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కప్పాటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ....కవులు, కళాకారులకు గుర్తింపు ఉన్న చోట ప్రజారంజక పాలన అమలవుతున్నదనడానికి తెలంగాణే నిదర్శనమన్నారు. అన్ని వర్గాల శ్రేయస్సు కోసం ముందుచూపుతో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి బ్రహ్మాండంగా అమలు చేస్తూనే సాహితీవేత్తలకు సముచిత గౌరవం, గుర్తింపు ఇస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ లాంటి నాయకుడు ఒక తెలంగాణనే కాదు యావత్ దేశానికి నాయకత్వం వహించాలన్నారు. కార్యదర్శి ఎం.మనోజ్‌కుమార్ అందెశ్రీని శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది సత్యనారాయణ, జైహింద్, ప్రసన్న, విష్ణు, రాజు, పితోశ్రీ, కార్తీక్, శరత్ తదితరులు ఉన్నారు.

## జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



ఘట్‌కేసర్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 12, ప్రభతవార్త:** ఈనెల 14 నుంచి 18 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో జరిగే సీపీఐ 24వ జాతీయ మహాసభలకు తరలివెళ్లాలని మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో బుధవారం సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో జాతీయ మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి ఈశ్వర్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి విజయవాడలో జరిగే జాతీయ మహాసభలకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో తరలివెళ్లి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కల్లూరి జయచంద్ర, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్.సదాశివ, సీపీఐ మండల నాయకులు ఆలేటి సోమన్నలు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు కర్నాటి రమేష్‌గౌడ్

### -ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, అక్టోబర్ 11 ప్రభాతవార్త**
విధేయతతో ఉంటూ నియమ నిబంధనలు పాటించే వారికి రాజకీయంలో మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాజీ జడ్పీటీసి రమేష్‌గౌడ్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నాటి రమేష్‌గౌడ్ తనయుడిగా రమేష్‌గౌడ్ ఆయా కార్యక్రమాల్లో తనదైన శైలిలో నడుచుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, కారింగ్ యాదయ్య, బండమీది కృష్ణ, పాశ్చా భాష, కాజు, మారోజు శ్రీనివాస్, మండ లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



రమేష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే,నాయకులు, కార్యకర్తలు

## మునుగోడుకు ముగ్గురు ఎమ్మెల్యేలు

### -పరిగి నుంచి డిసిసిబి చైర్మన్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
మునుగోడు ఉప ఎన్నిక ప్రచారానికి జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు.సిఎం కెసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లినట్లు జిల్లా పార్టీ అధ్యక్షుడు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ తెలిపారు.తనతో పాటు తాండూర్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి,కొడంగల్ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డి,కూడా ప్రచారంలో ఉన్నట్లు చెప్పారు.చౌటుప్పల్‌లో ఇప్పటికే డాక్టర్ ఆనంద్ బృందం విస్తృత ప్రచారం నిర్వహించారు.తాండూరు ఎమ్మెల్యే రోహిత్ ,ఆయన బృందం క్యాంప్ అక్కడే వేశారు.ముఖ్యనేతలు మునుగోడు నియోజవర్గంలోని రెండు గ్రామాల్లో మకాం వేసి ప్రచారం చేస్తున్నారు.పరిగి నియోజకవర్గం నుంచి డిసిసిబి చైర్మన్ బి.మనోహర్ రెడ్డి,మునుగోడు ప్రచారంలో ఉన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా పిఎసిఎస్ చైర్మన్లతో సమావేశం నిర్వహించారు.ఇబ్రహీంపట్నంలో మనోహర్‌కు చెందిన బుయ్యన్ని కాన్వెన్షన్‌లో సొసైటి చైర్మన్ల సమావేశాలు నిర్వహించి తగిన సూచనలు ఇస్తున్నారు.

## ఒక సిసి కెమెరా వందమందితో సమానం

### -సిసి కెమెరాలను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి,పోలీస్ అధికారులు




**నాగారం అక్టోబర్12,ప్రభాతవార్త :**
ఒక సిసి కెమెరా వంద మందితో సమానమని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.బుధవారం నాగారం పరిధిలోని రాంపల్లి,అహ్మద్‌గూడ,బండ్లగూడ గ్రామాల పరిధిలో 166 సిసి టివి కెమెరాలను మంత్రి మల్లారెడ్డి మహేష్ మురళీధర్ చేతులు మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....నేరాలను అదుపు చేయడానికి సిసి కెమెరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని సిసి కెమెరాలతో ఎన్నో కెసులను త్వరగా చేధిస్తున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ సిసి కెమెరాలను పెట్టుకోవాలని సూచించారు.నాగారంలోని మారుతీ కన్వెన్షన్ సెంటర్‌లో రాచకొండ పోలీస్ కమిషన్ భగవత్ ,డిసిపి మల్కాజిగిరి ఎసిపి కుషాయిగూడ డివిజన్ సమక్షంలో జనరల్ నుండి రూ. 31లక్షల 12వేల 200ల నిధులు మంజూరు చేయడానికి చొరవ తీసుకున్నందుకు నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి,మున్సిపల్ కమిషనర్ రెడ్డి వాణిలు ఐ-కామ్ సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.నాగారం మున్సిపాలిటీ నిధులు ,ఐ కామ్,సిఎస్ఆర్ నిధుల నుండి రూ.10లక్షల 62వేల 864ల కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల నిరసనకు సిఐటీయూ నాయకుల మద్దతు

### -జిల్లా సిఐటీయూ నాయకులు బుస్స చంద్రయ్య



విఆర్ఏలకు మద్దతుగా ధర్నాలో సీఐటీయూ నాయకులు

**బొంరాస్‌పేట్,అక్టోబర్12,ప్రభాతవార్త ః**
తెలంగాణ రాష్ట్రంలో విఆర్ఏలు తమ సయస్యలను పరిష్కరించాలని 80 రోజుల నుండి ధర్నా చేస్తున్నవారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిఐటీయూ నాయకులు బుస్స చంద్రయ్య అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బొంరాస్‌పేట్ మండల తహసీల్ధార్ కార్యలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న విఆర్ఎలకు తమ పూర్తిమద్దతు ఉంటుందని అన్నారు. బుధవారంతో 80వ రోజుకు చేరిన విఆర్ఏల రిలే నిరహర దీక్షలు.విఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హమీ ప్రకారం పే స్కేల్‌ను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలన్నారు.50సంవత్సరాల వయస్సు నిండిన వారందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని,కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగం కల్పించాలన్నారు. సీనియార్టిని బట్టి పదోన్నతులు కల్పించి వారి న్యాయపరమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిస్కరించాలని అయన కోరారు.సీఎం కేసిఆర్ అసెంబ్లీలో ఇచ్చినమాట ప్రకారం వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ సంఘం నాయకులు వెంకట్‌రాములు, మోహన్,రాములు,రాజ్‌కుమార్,కిష్టప్ప,రాఘు,భీములు,భాగ్యమ్మ,నర్సమ్మ,బాలమణి,సుశీల,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీకై ఓటర్లుగా నమోదు చేసుకోండి




ఓటర్లు నమోదు చేయిస్తున్న మండల ఉపాధ్యాయులు

**దోమ.అక్టోబర్ 12 ప్రభాతవార్త :**
రంగారెడ్డి,హైద్రాబాద్,మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు కృష్ణయ్య,దోమ మండల పిఆర్‌టియు అధ్యక్షులు కేశవులు తెలిపారు. బుదవారం మండల పరిధిలోని మోత్కూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో ఓటర్ల నమోదు కార్యక్రమం జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో ఉపాద్యాయుల ప్రదాన సమస్యలైన ప్రమోషన్లు,బదిలీలు చేపట్టే విదంగా రాష్ట్ర సంఘం కృషి చేస్తుందనిఅన్నారు. 2003 డిఎస్‌సి వారికి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయడం,398 ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం,317 జివో ద్వారా స్థానికత నష్టపోయిన ఉపాద్యాయుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.పాఠశాలలో స్కావెంజర్ల నియామకం,కస్తూరిబాగాంది పాఠశాల ఉపాద్యాయుల సమస్య పరిష్కరించడం,ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కరెంటు ఇవ్వడం కొరకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ఉపాద్యాయ ఎమ్మెల్సీగా గుర్రంచెన్నకేశవరెడ్డి బరిలో ఉన్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల ప్రదానకార్య ప్రభాకర్‌రెడ్డి,జిల్లా అసోసియెట్ అద్యక్షులు వేణు గోపాల్, మండల అసోసియెట్ అద్యక్షులు ప్రకాశ్,ఉపాద్యాయులు బాల్‌రాజ్, పాల్గొన్నారు.

## యువత వ్యాపారంలో రాణించాలి

**షాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** యువత వ్యాపారంలో రాణించి పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా ఉండాలని షాబాద్ పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఈదుల నర్సింలుగౌడ్ తెలిపారు. మండల పరిధిలోని నాగర్‌గూడ చౌరస్తాలో బుధవారం తాళ్ల నవీన్‌గౌడ్ ఏర్పాటు చేసి టీ టైమ్ షాప్‌ను గ్రామ సర్పంచ్ కృష్ణాగౌడ్, ఎంపీటీసీ సునితారామాస్వామితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉద్యోగఅవకాశాల కోసం వెతుకుతూ విలువైన సమయాన్ని వృథా చేయకుండా, తమకు నైపుణ్యం ఉన్న రంగాల్లో వ్యాపారం నిర్వహించేలా యువత ముందుకు రావాలన్నారు. ఇక్కడ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు సర్పంచ్ సహాయసహకారాలు అందిస్తుండటంతో వ్యాపారులు ఇక్కడ వ్యాపారాలు నిర్వహించేందుకు, స్థిరపడేందుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టీ షాప్ యజమాని తాళ్ల నవీన్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గోపాల్‌గౌడ్, వేణు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, బేగరి పెంటయ్య, రావుల మల్లేష్, కుమార్, వేణుగోపాల్‌గౌడ్, పవన్‌రెడ్డి, ప్రశాంత్‌గౌడ్, యువకులు ఉన్నారు.